# ప్రేయసి

రచన:
శ్రీ సి. హెచ్. సోమలింగం.

బస్సు, శరవేగంతో పోతోంది. ఎత్తుపల్లాలు గల ఆ ఘాట్ రోడ్డుమీద పోతోంది అరకు వెళ్ళే బస్సు... "సీటులోంచి విసుగ్గా కదిలాడు రాజారావు. చేతివాచీ చూసాడు. పదకొండు గంటలయింది. ఎస్కోటు వరకూ, బాగానే వచ్చింది బస్సు. అక్కడనుండి ప్రారంభమయింది ఘాట్ రోడ్డు...అందమయిన ప్రకృతి సౌందర్యాన్ని తనివితీరా, అనుభవిస్తూ, కిటికీలో నుంచి చూసాడు. క్రింద అఘాతమైన లోయ. అనేక వనవృక్షజాతులు, గజిబిజిగా అల్లుకొని, మనోహరంగా కనిపిస్తోంది...

పాము మెలికల్లా తిరుగుతోన్న ఆ ఘాట్ రోడ్డు, ప్రతి మలుపులో ఒళ్ళు హూనం అయిపోతోంది. దూరంనుండి ఎత్తయిన కొండలు, పచ్చగా తివాచీ పరచినట్లు, మనోహరంగా, కనుల పండువుగా కనిపిస్తున్నాయి...

ఉండుండి ఒకటి... రెండు...

కోతులు చెట్లమీద నుండి, కిచకిచలాడుతోన్నాయి. ఆ ఘాట్ రోడ్డుమీద నడుస్తున్న కొందరు కొండజాతి వాళ్ళు, వస్తూ, పోతున్న లారీలవైపు, బస్సులవైపు, వింతగా చూస్తూ, తప్పుకుంటున్నారు... "బస్సు సుంకర మెట్టదరిదాపుల్లోకి వచ్చింది. చల్లటి గాలి "జివ్వు" మని శరీరానికి తగలసాగింది... హేండ్ బాగ్ లో వున్న వూలు మఫ్లర్ తీసి మెడకు చుట్టుకున్నాడు రాజారావు. మౌనంగా, నిశ్శబ్ధంగా వున్న ఆ ప్రకృతిని చూస్తూ కూర్చున్నాడు"... "తలలో ఆలోచనలు పరుగులు తీస్తున్నాయి... అరకు వెళతానని తాను, ఎప్పుడూ వూహించలేదు. తలవని తలంపుగా, అరకు వెళ్ళే పని తగిలింది. అపుడే మామయ్య కూతురు సరోజ గుర్తుకు వచ్చింది... ఏమిటో... సరోజ జ్ఞాపకం వస్తే, శరీరమంతా, ఆనందంతో గగుర్పొడుస్తుంది. తీయని భావాలు, మనసులో మెదుల్తుంటాయి...!

"ఈపాటికి సరోజ ఎలా వుంటుందో,... నేను వెళ్తే నోరు విప్పి పలకరిస్తుందా!... బావా!... అని మునుపటి చనువుగా పిలుస్తుందా!!... మామయ్యావాళ్లు "అరకు" వెళ్ళి అయిదు సంవత్సరాలు గడిచాయి గదూ!... ఈ మధ్యన ఎపుడూ తను అరకు వెళ్ళలేదుగా! ఒక్కసారి అత్తయ్యనీ పిల్లల్నీ చూసి రమ్మని ఇంటివద్ద పోరు పెడుతూనేవుంది అలా అమ్మ వెళ్లమనడాని కేమయినా బలీయమయిన కారణం వుండాలి కదూ!... "చిన్నపుడు, సరోజ తనూ, ఆడుకున్నప్పటి ఆటలూ_గిల్లి కజ్జాలు జ్ఞాపకం వచ్చాయి. నవ్వొచ్చింది... సరోజ "గీ" పెట్టి అరచిందంటే, ఏ తప్పూ లేకపోయినా, అమ్మ నావీపు మీద నాలుగు వడ్డించేది. నేనే ఏడ్పించానని... ఏమిటో, సరోజ అంటే అంత ప్రేమ_మమకారం, అమ్మకీ, నాన్నగారికీ, ఎందుకోమరి, అప్పట్లో తనకు అర్థం కాలేదు,..."

మామయ్యకి తనంటే ప్రేమ, అభిమానం. ఏదడిగినా, కొనిచ్చేవాడు మామయ్య. మామయ్యా వాళ్ళు వూరెళ్ళిపోయేటపుడు, మామయ్య తనకు కొత్త బట్టలు తొడిగించి, జేబీలో పదిరూపాయలనోటు పెట్టడం తనకిప్పటికీ జ్ఞాపకం వుంది...

"సరోజ మామయ్య చెయ్యి పట్టుకుని, బండి ఎక్కుతుంటే, తనకు ఏడుపువచ్చినంత పనయింది. కళ్లల్లో, నీళ్ళు తిరిగాయి. సరోజ బండిలోకూర్చుని, టా...టా.. అని చెయ్యి వూపుతూంటే తన గుండెను, ఎవరో బలాత్కారంగా లాక్కుపోతున్నట్లు బాధపడ్డాడు తను"

సరోజ అంటే తనకెంతో ప్రేమ. తన ప్రాణంతో ప్రాణం. సరోజకెంత చిన్నబాధ కలిగినా, గిలగిల్లాడిపోయేది తన ప్రాణం. సరోజకీ, తనకూ, చిన్నపుడే పెళ్ళి నిశ్చయమయిపోయిందనీ, అమ్మ ఎవరితోనో చెపుతుంటే విన్నాడు తను. కానీ, అప్పట్లో అది తనకేమీ అర్థం కాలేదు. తనకు తెలిసిందల్లా సరోజమీద యిష్టం మాత్రమే..."దొడ్లో, బాదం చెట్టుక్రింద యిద్దరమూ కలసి ఆడుకుంటూ, నవ్వుకుంటూ, సరోజ నా ఒడిలో తలపెట్టుకుని పడుకుని వుంటే, తనకి శరీరం జలదరించేది. బిగియార కౌగలించుకొని, ఆమె నుదుపైన చిన్న

చెక్కిలిని ముద్దుపెట్టుకునే సంఘటనలు యిప్పటికీ, తన బుర్రలో మెదుల్తునే వున్నాయి. అదే బాల్యచాపల్య మేమో"...

"అక్కడకు వెళితే, అలా ముద్దు పెట్టుకోనిస్తుందా! చెంప పగల కొడుతుందేమో!!...కాలం తెచ్చిన మార్పులలో ఆడవాళ్ళకి, సిగ్గు, సహనం ఒకటి కాబోలు..."

"ఏమైనా, సరోజనాది. నాహృదయరాణి. గడచిన అయిదు సంవత్సరాల్లో దూరంగా వున్నా, తన హృదయం, ఎపుడూ సరోజని వెన్నాడుతూనే వుంది. ఇపుడు ఎలాగూ, తను అరుకు వెళ్ళబోతున్నాడుగా.." మునుపటిలాగునే, చెయ్యి అందించి, తన వెచ్చని హృదయంపై ప్రేమగా వాలుతుందా!...బావా! అంటూ, మునుపటిలాగే పిలిచి, గేలిచేస్తుందా!!...అప్పట్లాగే, ఆ వడిలో తన తలపెట్టుకోనిస్తుందా!!! మృధువుగా, తామరతూండ్లవంటి, ఆ లేత చేతులతో, తనతల దువ్వుతుందా! లేక, సిగ్గుతో కసరికొట్టి పారిపోతుందా "బావా! అని పిలుస్తుంటే తన ఒళ్ళు జలధరిస్తుంది. ఆ గొంతుకలో వేయికోయిలలు ఒక్కసారి గానం చేసినట్లు వుంటుంది. అంత మాధుర్యంగావినిపిస్తుంది సరోజ కంఠం'

"సరోజనిచూసి, అయిదు సంవత్సరాలయింది. తనకే ఆశ్చర్యంగా వుంది. ఇంతకాలం ఎలా వేచి వున్నానో!... తీరా, తనుగుమ్మంలో అడుగుపెట్టగానే, తన్ను చూచి సిగ్గుపడి, పారిపోతుందేమో!...ఎదురుపడితే, అడ్డంలే, అని తప్పుకుని పోతుందేమో?..."

"సరోజని చూస్తుంటే, ఏదోలా వుంటుంది. ఈ అయిదేళ్ళలోనూ, తనమాట ఎప్పుడైనా తలచుకుంటుందా?...తలచుకుని, సిగ్గుపడిపోతుందా?...సరోజ మొఖం చూస్తుంటే, ఆమె ఒక రసమయకావ్యంలా కనిపిస్తుంది..."

"అబ్బ!...ఏమిటో, ఈ ఆలోచనలు, సరోజను తలచుకుంటే, ఎక్కడలేని గ్రంథమంతా, సినిమా రీళ్ళలా, తన కళ్ళముందు తిరుగుతాయి. తను తెచ్చిన చిలుక ఆకుపచ్చరంగు జరీ చీర కట్టుకుని, ఎర్రక్రాపు సిల్కుజాకెట్టు వేసుకుని, తన కళ్ళముందు అపరతీదేవిలా, నిలబడి వున్నట్లు అనుభూతి పొందాడు..."

* * *

ఒక్కకుదుపుతో, బస్సు, "అరకు వేలీ"లో ఆగింది

అతని ఆలోచనలు, బస్సు కుదుపులతో చెదిరి, వాస్తవంలోకి పడవేసాయి. ఉలిక్కిపడి, కిటికీలో నుండి చూసాడు. ఎదురుగా, ఒక కాఫీ హోటలు కనిపించింది...

తన సూట్‌కేసు, బెడ్డింగు బైటకు తీసాడు.

బస్సు దిగి, హోటలు, ఆవరణ ముందుకొచ్చి, నిలుచున్నాడు. కర్చీఫుతో ముఖం తుడుచుకుని, చేతివాచీ చూసాడు రాజారావు. మధ్యాహ్నం రెండున్నరగంటలయింది...

"తలెత్తి, ఒకసారి చుట్టూ పరికించి చూసాడు. అంతా కొత్తగా కనిపించింది. వాతావరణంలో ఏదో మార్పు, వచ్చినట్లు కనిపించింది... చుట్టూ కొండలు, పచ్చగా కనులపండువుగా వున్నాయి. మట్టి రోడ్లు. రోడ్ల ప్రక్కన పనసచెట్లు. అవి బాటసార్లకు చల్లని నీడనియిస్తూ, అందంగా కనిపిస్తోన్నాయి. ఒకరిద్దరు కొండవాళ్ళు, తనవంక నిశితంగా చూస్తూ, వెళ్ళిపోయారు...

అపుడే, అక్కడకు వచ్చిన, ఒక కొండజాతి మనిషిని, దగ్గరకుపిలిచి, అడిగాడు "ఫలానా యిల్లెక్కడ" అని. కాని, అతనికి అర్ధం కాలేదో, తెలిసి కొత్త మనిషని, నమ్మలేదో, మరి మాట్లాడకుండా, అక్కడనుంచి వెళ్ళిపోయాడు...

విసుగనిపించింది. అడకత్తెరలో పోకచెక్కలా తయారయింది తన పరిస్థితి యిక్కడ. చివరకు తెల్సిన ముఖం కనిపిస్తే, దారి అడిగి, సామాను తనే మోసుకుని యిల్లు వెతుక్కుంటూ, వెళ్ళాడు...

అపుడే సాయంత్రపు సంధ్యారుణిమకాంతులు అలుముకుంటున్నాయి. చలిగాలి రివ్వున వీచడం ప్రారంభమయింది, నాలుగుగంటలకే, ఇక్కడ పొద్దుపోయి, చీకటిపడుతుంది కాబోలు. అని మనసులోనే అనుకున్నాడు...

ఒక చేతిలో, బెడ్డింగు, రెండోచేతిలో చిన్న సూట్‌కేసు పట్టుకుని, ఒక యింటి ముందువచ్చి యిల్లు పరకాయించి చూసాడు, అది అవునా కాదాయని. వీధి అరుగుమీద ఆడుకుంటున్న పిల్లలు, ఆ క్రొత్త మనిషిని చూసి, "అమ్మా!...బావొచ్చాడేవ్" అని అరుస్తూ, యింట్లోకి పరుగెత్తారు. వారిని అనుసరించి, లోపలికి అడుగుపెట్టాడు రామారావు...

'రా!...బాబూ!...' అంటూ, ఎదురొచ్చి, ఆహ్వానించింది అత్తయ్యరాజ్యం...

ఇల్లంతా, కలయచూసాడు. ఇల్లు, విశాలంగా వుండి, మంచి, గాలీ_వెలుతురూ వస్తోంది. పైన ఈత ఆకులతో గీతగేస్తే గాలికి ఎగిరిపోకుండా, వాటిపైన బలమయిన వెదురుబద్దలతో, అల్లిబిల్లిగా వలలాగ వేసి కట్టారు...

చేతిలో సామాన్లు బల్లమీద వుంచి, అక్కడున్న వాలు కుర్చీలో కూర్చున్నాడు అన్నమాటేగాని, అతని కళ్ళు, దేనికోసమో, యిల్లంతా కలయ చూస్తున్నాయి. కాని, ఫలితం లేక పోయింది. సిగ్గుపడి దగ్గరకు రాలేదేమోనని అనుకున్నాడు. మనసంతా, ఆలోచనలతో నిండిపోయింది...

క్షణం, నిశ్శబ్దంగా దొరలి పోయింది...

బాబూ!...కాఫీ తీసుకో...అంటూ, కాఫీగ్లాసు బల్లమీద వుంచి, పలకరించింది అత్తయ్య...

ఆలోచల నుండి తేరుకున్నాడు. ఊఁ...అంటూ, ఆ కప్పను అందుకున్నాడు.

బాబూ!...ఈ కాఫీ, తాగి, కాస్సేపు కూర్చో, క్షణంలో వంటయిపోతుంది. అంటూ, అక్కడనుండి, కదలబోయింది ఆమె...

హఠాత్తుగా, అత్తయ్యా!...అంటూ, ఆమె చెయ్యి పట్టుకుని ఆపాడు...

ఏం బాబూ!...అని, అని అడిగింది. అతని ముఖంలోకి చూస్తూ,...

ఏం చెప్పాలో, అతనికి తోచలేదు. నేల చూపులు చూస్తున్నాడు...

ఆమె ఫక్కుమని నవ్వింది. ఏమిట్రోయ్!... నీ సిగ్గూ నువ్వూను. మగవాడివి, నీకు సిగట్రోయ్!...అని నవ్వింది.

నిజంగా, సిగ్గుపడిపోయాడు రాజారావు.

'ఏం, సరోజ గురించేనా!...'అని అడిగింది, అతని ముఖంపైకెత్తి...

ఊఁ...అన్నాడు చిన్నగా నవ్వుతూ,...

'ఏం?...పెళ్ళిచూపుల కొచ్చావా?...'అని అడిగింది, ఆమె బుగ్గమీద వేలువేసుకుంటూ...

పో, అత్తయ్యా!...నువ్వు మరినూ, అన్నాడు కాస్త గారాబంగా...

అత్తయ్య మనసారా నవ్వుకుంది. సర్లే! యింట్లో పని చూసుకుంటోంది. వస్తుందిలే అని, కాఫీగ్లాసు తీసుకుని వెళ్ళిపోయింది...

హాయిగా, మనసారా, నవ్వుకుని, కుర్చీలో జారగిలబడ్డాడు రాజారావు.

* * *

క్షణం నిశ్శబ్ధం రాజ్యం చేసింది...

అపుడే తలుపువద్ద చప్పుడయింది. వెనక్కి తిరిగి చూసాడు రాజారావు. తలుపువద్ద సరోజ నిలబడి నవ్వుతోంది. ఒక్కక్షణం కళ్ళు మూతలుపడి తెరచుకున్నాయి...

చిన్నపుడు చూసిన సరోజకూ, ఇప్పటి సరోజకూ, ఎంతో తేడాకొట్టవచ్చినట్లు కనిపిస్తోంది. ఆనాటిసరోజ ఒట్టి పెంకిఘటం. ఇప్పటి సరోజ ఎంతో అణకువ కలిగి వుంది...

ఆశ్చర్యపోయాడు రాజారావు...

'ఇప్పటి సరోజ ప్రత్యంగసౌష్టవంతో ఇతరుల కళ్ళను "జిగేలు" మనిపించే, నవయౌవన విలాసిని. భగవాన్!...బ్రహ్మదేవా, ఎంత తెలివి ఉపయోగించి, ఇంతటి బంగారు బొమ్మను సృష్టించావయ్యా...' పరవశత్వంతో కళ్ళు మూసుకున్నాడొక క్షణం...

'బావా!...'అంది, మృధు మధురకంఠంతో సరోజ!

ఉలిక్కిపడ్డాడు రాజారావు...

ఎదురుగా సరోజ నిలబడి వుంది, అతని వైపు చూస్తూ!...

'సరూ!'...అంటూ, ఆమె రెండు భుజాల మీద చేతులు వేసాడు ఆనందంతో... ఒక్కసారిగా షాక్ కొట్టినట్లయింది. ఎంత అందంగా వున్నావ్! అన్నాడు. అప్రయత్నంగా......

"ఉష్!...అమ్మ వింటాది." అంది గోముగా...

"వింటె ఏం!...పెళ్ళి చేస్తుంది! అన్నాడు చిలిపిగా నవ్వుతూ!...

'ఛీ!...పో బావా!'...నీ బుద్ది పోలేదు. అంటూ, సిగ్గుతో, అక్కడ వుండలేక లోపలికి పారిపోయింది...

నవ్వుకున్నాడు రాజారావు. సరోజ నా సరోజ చిన్నప్పటి సరోజ నాది. నా సొత్తు. నా ప్రేమధనం. ఒకరి అధీనం కాకూడదు. నా బంగారు కలలు ఫలించాయి. మనసులోనే అనుకున్నాడు. రాజారావు.

చీకటి పడుతోంది...

అమావాస్య అవడం వలన, ఆకాశాన నక్షత్రాలు ఉజ్వలంగా ప్రకాశిస్తూ, మినుకు, మినుకు మంటున్నాయి...

ఏమితోచక, వసారాలో పడక కుర్చీవాల్చి, ఏదో నవల చదువుతూ, ఒకసారిచుట్టూ పరికించి చూసాడు. వాతావరణం, నిశ్శబ్ధంగా, ప్రశాంతంగా వుంది...

ఎలుగుబంట్లు, మొదలయిన అడవి జంతువుల బాధ లేకుండా, యింటిచుట్టూ ఫెన్సింగ్‌లా, బలమైన వెదుర్లతో, దడిలా, కట్టారు. గేటు ప్రక్కనే యూకలిప్టసుచెట్టు, తన సువాసనలను నలుదిక్కులకు వెదజల్లుతోంది. దానికి కొంతదూరంలోవున్న పనసచెట్లు, ఆ నిశీధిలో జుట్టు విరబోసుకున్న దెయ్యంలా, భయం గొల్పుతోంది...

అటునుండి దృష్టిని మళ్ళించి, లాంతరు వత్తి, పెద్దదిచేసి, మరల పుస్తకం తెరిచాడు. కానీ, అతనికి చదవ బుద్ధేయలేదు. ఎడతెగని ఆలోచనలతో అతని మనసు సతమతమవుతోంది...

ఇంతలో ఆ కర్రలగేటు "కిర్రు"మని చప్పుడయింది. ఉలిక్కిపడి తల త్రిప్పి చూసాడు...

చేతితో సంచి పట్టుకుని రామనాథంగారు వస్తున్నారు. వసారాలో కుర్చీలో కూర్చున్న రాజారావుని చూసి, ఎపుడు వచ్చావు రాజా!...అని పల్కరించారు...రాజారావు తలపైకెత్తాడు. మధ్యాహ్నం మామయ్యా అని చెప్పాడు...

ఏమైనా పని చేస్తున్నావా! లేక ఖాళీగా వున్నావా! అని అడిగారు, ప్రక్కనేవున్న కుర్చీలో కూర్చుంటూ..

ఇంకా ఏం చెయ్యలేదు మామయ్యా!...మొన్ననేగా ఫలితాలు తెలిసాయి. ప్రయత్నం చేస్తున్నాను కానీ, ఎక్కడా దొరకలేదు. అన్నాడు నిరాశగా ముఖంపెట్టి...

"ఏం!...దొరక్కపోవడ మేమిటీ! ... ఎలాగూ వచ్చావుకదూ, ఇక్కడ హెల్తు డిపార్టుమెంటులో ఏదైనా ఖాళీ చూద్దాం. రేపు వెళ్దాంలే!" అన్నారు రామనాథంగారు...

'థాంక్యూ!'...మామయ్యా ... అన్నాడు కృతజ్ఞతగా...

"సరోజ గ్లాసుతో మంచి నీరు తీసుకువచ్చి తండ్రికి అందించింది. ఓరకంటితో రాజారావుని చూసి, చిన్నగా నవ్వింది"...

"వారం రోజులు అవలీలగా గడచిపోయాయి..."

హెల్తు ఆఫీసులో వాళ్ళ మామయ్య ప్రోద్భలంతో గుమస్తాగా, జాయిను అయ్యాడు రాజారావు...

"తనువచ్చి యిరవై రోజులయింది. ఏమిటో, ఆ ప్రకృతి, ఆ వాతావరణం చూస్తుంటే, అక్కడే వుండిపోవాలనిపిస్తుంది. సువాసన వెదజల్లే ఆ యూకలిప్టసు చెట్లు, ఆ గంధపుతోటలు, 'అబ్బ...! అదంతా, ఓ వింత ప్రకృతిలా కనిపించింది తన కంటికి. ఇక్కడ పిచ్చిగా, ప్రకృతి కన్య నాట్యం చేస్తున్నట్లు వుంటుంది"...

"ఏమిటో!...విపరీత ఆలోచనలు..."

× × ×

వెన్నెల పుచ్చపువ్వులా కాసింది. వేసవికాలపు రోజులు. దొడ్లోవున్న యూకలిప్టస్ చెట్టుక్రింద మంచం వాల్చుకుని, వెల్లికిలా పడుకుని, ఆకాశం మీద, మేఘాలతో, దోబూచులాడుతున్న చందమామనూ, అతనిచుట్టూ చేరి, సయ్యాటలాడుతున్న తారకలనూ, చూస్తూ ఆనందిస్తున్నాడు.

"బావా!...మృధుమధురంగా వినిపించింది సరోజ కంఠం..."

ఉలిక్కిపడి, తల వెనక్కు త్రిప్పి చూసాడు రాజారావు. చిరునవ్వుతో తలవెనక నిలుచుంది. చేతిలో పళ్లెంతో, ఆ పళ్ళెంలో, విచ్చీవిచ్చని సన్నజాజులు మృధుమధురంగా, పరిమళాన్ని వెదజల్లుతున్నాయి...

ఆ చిరునవ్వు చూడగానే, అతని కళ్ళకు ఏదో మైకం కమ్మినట్లయింది. చటుక్కున ఆమె చెయ్యి పట్టుకున్నాడు. ఆ తొందరలో, ఆమె చేతిలో వున్న పళ్ళెం చెదిరి, సన్నజాజులు అన్నీ, అతని తలమీద పుష్పవర్షం కురిపించాయి...

ఈ హఠాత్సంఘటనకు బెదిరి, చిన్నబోయింది సరోజ ముఖం. ఛీ...పోబావా!...మరీ పిల్లాడివైపోతున్నావు అంది. మంచంమీద పడిపోయిన సన్నజాజులు తిరిగి పళ్ళెంలోకి ఏరుతూ...

(తరువాయి 26వ పేజీలో)




భార్య:- ఈచీర నాకు వద్దండి.

భర్త:-ఏం?

భార్య:-చాలా బరువుగా వుంది. మొయ్య లేను.

భర్త:-చీర భారమే మొయ్యలేనిదానివి ఇక సంసారభారం ఎలా మోస్తావ్.

—కె. కె. రావు, బందరు.

* * *

డాక్టరు: కాంపౌండర్! ఎందుకలా అంత మందిని లోనికి రానిచ్చావ్?

కాంపౌండర్: ఏంచేసేది సార్: ఎంత చెప్పినా వినకుండా తోసుకొచ్చేస్తున్నారు.

డాక్టరు:-నోటితో చెప్పితే వింటారా! నో ఎడ్మిషన్ బోర్డు తగిలించేయ్.

—డి. శేషగిరిరావు, నెల్లిమర్ల.

* * *

తండ్రి:- రామూ బజారుకు వెళ్ళి 'లక్స్' సబ్బు తీసుకురా?

కొడుకు:- బడికి 'టైం' అయింది నాన్నా!

తండ్రి:- శివరాత్రి మరుసటి దినంగూడా బడి ఉందా?

కొడుకు:- బడి ఎప్పుడూ అక్కడే వుంటుంది నాన్నా! దానికి స్థాన మార్పు లేదు.

తండ్రి:- బడి పెట్టారా అని! అడుగుతున్నా?

కొడుకు:- లేదు. బడి ఓపెన్ చేశారు నాన్నా!

—వి. ఎ. ఎన్., భీమునిపట్నం.

(10వ పేజీ తరువాయి)

"అబ్బ!...అంత శోకంలోకూడ వింత అందంగా వున్నావు. రాగరంజితమయిన ఆమెముఖంలోకి చూస్తూ, అన్నాడు రాజారావు...

"ఊఁ...మూలిగింది చిన్నగా అతని ముఖంలోకి చూస్తూ, మరీ అంత అందంగావుంటే, వెగటుపుట్టదూ, నీకు, అంది దీర్ఘం తీస్తూ...

"సరేకానీ, నిన్ను చూస్తుంటే అమాంతంగా ఎత్తుకు పోయి, పెళ్ళి చేసుకోవాలనిపిస్తుంది సుమా!... అన్నాడు. కొంటెగా ఆమె బుగ్గమీద కొడుతూ...

"ఛీ...పో...అంది ముఖం ప్రక్కకు తిప్పుకొని, మరుక్షణంలో ఆమె బుగ్గలు సిగ్గుతో ఎరుపెక్కాయి. కళ్ళు, ఏవో మూగ సంజ్ఞ[?] చేసాయి...మత్తెక్కిన మనసు మధురంగా ఆలపించింది. సిగ్గుతో, ఇక అక్కడ నిలువలేక, పళ్ళెం తీసుకుని, యింట్లోకి పారిపోయింది..

"తృప్తిగా, హాయిగా, నవ్వుకున్నాడు...

"ఇక తను చాటున వుండనవసరం లేదన్నట్లు. చందమామ, మబ్బులచాటునుండి యివతలకు వచ్చాడు. తెల్లని పిండి వెన్నెల కురిపిస్తూ...తారకల చుట్టూ చేరి సయ్యాటలాడుతున్నాయి.

'రాజారావూ...ఆకాశం వైపుచూస్తూ, మెల్లగా కన్నుమూసి, కునుకు తీసాడు... అంతే!

(23వ పేజీ తరువాయి)

నాటికి లభించింది! ఆనాడు నీ జీవితంలో అడుగుపెట్టక పోతే ఏబాధా వుండేది కాదు! నావలనే నీకీదుస్థితి కలిగింది!"

"ఎవరి ఖర్మకెవరు బాధ్యులు మధూ! నారాత ఇలా వుంది! అంతే!" వుత్తరం వ్రాస్తే వస్తావో రావో అనుకున్నా. ఈ ఆఖరిరోజుల్లో నిన్ను చూడాలన్న కోరిక ఒక్కటే మిగిలిపోయింది.—ఇక అది కూడా తీరిపోయింది, 'హాయిగా కన్నుమూసెయ్యవచ్చు!"

"ఏమిటా మాటలు పార్వతీ?" కాస్త మందలింపు స్వరంతో అన్నాను.

"మాటలు కాదోయ్! మనకున్నది, "రాయల్ డిసీజ్"! అంటే రాజాలాంటి రోగం క్షయ! ఒక ఊపిరితిత్తి పూర్తిగా చెడిపోయింది. ఇంకా ఏ ఆశ పెట్టుకొని బ్రతకమంటా !..." పెద్ద దగ్గు తెరవచ్చి మాటల్ని ఆడివేసింది! మనస్సంతా వికలమై పోయింది. భారంగా నిట్టూర్చాను!

Edited and Published by A.N. Raghavachar, No, 32, Krishnappa Naick Tank St, MadrasI
Printed by R. Bakthavachalu BharathamathaPress, No. 39, Anderson St;, Madras-I